ప్రజాశక్తి
మంగళవారం 26 సెప్టెంబర్ 2023
5
విజయనగరం

గాయత్రి డిగ్రీ కాలేజీలో 27న జాబ్‌మేళా

ప్రజాశక్తి-విజయనగరం

గ్రామీణప్రాంత యువతకు ఫార్మా కంపెనీల్లో ఉపాధి కల్పించేందుకు ఈనెల 27న తోటపాలెం గాయత్రి డిగ్రీ కళాశాల ఆవరణలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ కె.నవీన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నం, హైదరాబాద్ కు చెందిన అరబిందో ఫార్మా, ఎంఎస్ ఎన్ లాబ్స్, న్యూ ల్యాండ్ లాబొరేటరీస్‌లో ఉద్యోగాలకు ఆరోజు ఉదయం 10గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. సెలక్టు అయిన అభ్యర్థులకు విశాఖలో 35-45 రోజులు పాటు ఫార్మారంగం లో ఉచిత శిక్షణ ఇచ్చి అనంతరం పైన తెలిపిన కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు.కనీస అర్హత వయస్సు 24 సంవత్సరాలకు మించకుండా, పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులని తెలిపారు. వివరాలకు కంపెనీ ఫోన్ నెంబర్లకు 8688156216 లేదా కళాశాల ఫోన్ నెంబర్లకు 9542769089 సంప్రదించాలని తెలిపారు. విద్యార్హత సర్టిఫికెట్స్, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోస్ తీసుకురావాలని తెలిపారు.

భగ్గుమన్న అంగన్వాడీలు

కలెక్టరేట్ ఎదుట బైఠాయించిన అంగన్‌వాడీలు

నిర్బంధాలపై కలెక్టరేట్ వద్ద బైఠాయింపు, రాస్తారోకో

కనీస వేతనాలు అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని అడ్డుకోవడంపై అంగన్వాడీలు భగ్గుమన్నారు. ఏళ్ల తరబడి వెట్టిచాకిరీ చేయించుకుంటూ, సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్న పాలకుల తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. సమస్యల పరిష్కారం కోసం శాంతియుత నిరసనకు పిలుపునిస్తే ప్రభుత్వం పోలీసుల ద్వారా అణచివేత చర్యలకు పాల్పడటాన్ని ఖండించారు. నిర్బంధాలు, అరెస్టులకు వ్యతిరేకంగా కలెక్టరేట్ వద్ద పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు.

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

సమస్యలు పరిష్కరించాలని కోరితే అణిచివేత, నిర్బంధాలకు పాల్పడుతున్న ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ, తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీలు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. కలెక్టరేట్ ఇన్ గేటు వద్ద బైఠాయించారు. అంగన్వాడీలు గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని, ముఖ్య మంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, తెలంగాణలో ఇస్తున్న విధంగా వేతనాలు పెంచాలని కోరుతున్నామని అన్నారు. యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.పైడిరాజు, ఎస్.అనసూయ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్, రాష్ట్ర నాయకులు టివి రమణ మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన తెలిపేందుకు చలో విజయవాడ తలపెడితే ఎక్కడికక్కడ అరెస్టులు చేసి, నిర్బంధాలు ప్రయోగించడం అన్యాయమని అన్నారు. అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలు ఇవ్వాలని,గ్రాట్యుటీ చెల్లించాలని,పెన్షన్, ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని, ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని, మినీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మార్చాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు. పేదలకు పౌష్టికాహారం అందించే ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేసేందుకు అమలు చేస్తున్న ప్రైవేటికరణ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని, సంస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్బంధాన్ని ప్రయోగిస్తే మరింత పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్ ఔట్ గేటు ఎదురుగా జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాస్తారోకో చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

కలెక్టరేట్ ఎదుట బైఠాయించిన ఉపాధ్యాయులు, ఉద్యోగులు

జిపిఎస్, సిపిఎస్‌లను రద్దు చేయాల్సిందే

- పాత పెన్షన్ సాధనకు ఉద్యమిస్తాం
- కలెక్టరేట్ వద్ద ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల ధర్నా

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

జిపిఎస్, సిపిఎస్‌లను రద్దు చేయాల్సిందేనని, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ఫ్యాప్టో, ఏపి సిపిఎస్ ఉద్యోగ సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఈమేరకు సోమవారం కలెక్టరేట్ వద్ద ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. జిపిఎస్, సిపిఎస్‌లనురద్దు చేయాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఉదయం 9.30 గంటలకే చేరుకొని కలెక్టరేట్ ఔట్ గేటు ఎదుట బైఠాయించారు. ఫ్యాప్టో జిల్లా డిప్యూటీ సెక్రటరీ జనరల్ రమేష్ చంద్ర పట్నాయక్, సెక్రెటరీ జనరల్ డి.ఈశ్వరరావు, ఎపిసిపిఎస్ఇఎ రాష్ట్ర నాయకులు గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ చంద్ర పట్నాయక్ మాట్లాడుతూ జిపిఎస్ అనే మోసపూరిత పెన్షన్ విధానాన్ని వెనక్కి తీసుకోకపోతే, రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. డి.ఈశ్వరరావు మాట్లాడుతూ లోపభూయిష్టమైన జిపిఎస్ విధానాన్ని వెనక్కి తీసుకోకపోతే ఉద్యోగులు క్షమించరని అన్నారు. ఎపిసిపిఎస్ఇఎ జిల్లా అధ్యక్షుడు రాజబత్తుల శివ కుమార్ మాట్లాడుతూ జిపిఎస్ పేరుతో మోసం చేస్తే ఓట్ ఫర్ ఓపిఎస్‌తో తిప్పి కొడతామన్నారు. సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి నేడు మోసం చేయడం ప్రభుత్వానికి తగదన్నారు. ఎవరి ప్రయోజనాల కోసం జిపిఎస్‌ను తీసుకొస్తున్నారని ప్రశ్నించారు. మోసపూరిత విధానాలకు మూల్యం చెల్లించుకునే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు. ఫ్యాప్టో నాయకులు డి.శ్యామ్ మాట్లాడుతూ ఉద్యోగుల కంట్రిబ్యూషన్ లేని ఒపిఎస్ విధానానికి, మరి ఏ విధానం కూడా ప్రత్యామ్నాయం కాదని అన్నారు. కార్యక్రమంలో ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు వి.రమణ, భాస్కరరావు, షేక్ బుఖారి బాబు, పాల్తేరు శ్రీనివాసరావుతో పాటు వై.అప్పారావు కె.జోగారావు, జెవిఆర్‌కె ఈశ్వరరావు, సదాశివరావు, డి.రాము, కె.విజయగౌరి, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి పిఆర్‌టియు నాయకులు డి.శ్రీనివాస రావు రవీంద్రనాయుడు మద్దతు తెలిపారు. విఆర్‌ఓ సంఘం నాయకులు ఎస్.అప్పల నాయుడు, క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు గంగా ప్రసాద్, ఆపస్ నాయకులు జె.రామ్ నాయుడు, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా కేక్‌కట్ చేస్తున్నజెడ్‌పి చైర్మన్ శ్రీనివాసరావు

రూ.52 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు

- రూ.వెయ్యి కోట్లతో ఇంటింటికీ తాగునీరు
- జెడ్‌పి చైర్మన్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-విజయనగరం

జిల్లాలో రూ.52కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్‌గా రెండేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం సిఇఇ కె.రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది అభినందనలు తెలిపారు. అనంతరం చైర్మన్ శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు. జిల్లా పరిషత్ నుంచి సుమారు రూ.51.74 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. తాగునీరు, రహదారుల నిర్మాణానికి అత్యధికంగా నిధులు వెచ్చించామన్నారు. ఉపాధి నిధులను సక్రమంగా, సకాలంలో వినియోగించుకొని, ప్రాధాన్యత పనులు పూర్తి చేశామన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా సుమారు రూ.వెయ్యి కోట్లతో ఉమ్మడి జిల్లాలో దశలవారీగా ఇంటింటికీ తాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని, దీనిలో భాగంగా ఇప్పటివరకు సుమారు రూ.వంట కోట్లు వరకు ఖర్చు చేశామని చెప్పారు. అక్టోబరు నాటికి సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఇప్పటివరకు 46 మందికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలను కల్పించామన్నారు. సమావేశంలో పలువురు జెడ్‌పిటిసి సభ్యులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

పండగకు అభివృద్ధి పనులు పూర్తి

కమిషనర్ శ్రీరాములు నాయుడు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పైడితల్లమ్మ జాతర నాటికి పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు కమిషనర్ ఆర్. శ్రీ రాముల నాయుడు ఆదేశించారు. సోమవారం ఆయన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ట్యాంక్ బండ్ రోడ్ లో ఉన్న ఆచంటా గార్డెన్ ప్రాంతాన్ని, ఎత్తు బ్రిడ్జి వద్ద నిర్మిస్తున్న బస్సు షెల్టర్ ప్రాంతాన్ని పరిశీలించారు. అంబేద్కర్ జంక్షన్ నుంచి తిరుమల నర్సింగ్ హోం వరకు ఉన్న ఆచంటా గార్డెను అందంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో కోటి 50 లక్షలు రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కౌన్సిల్ ఆమోదించింది. దీంతో దశలవారీగా పెద్ద చెరువు అభివృద్ధి పనులను చేపడుతున్నారు. ఈ ప్రాంతంలో ఫౌంటెన్లు ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్ త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చొరవ చూపాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు ఆదేశించారు. కార్యక్రమంలో ఇఇ కె.శ్రీనివాసరావు, డిఇలు, కాంట్రాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులకు తక్షణ న్యాయం : ఎస్‌పి

ప్రజాశక్తి-విజయనగరం

ఫిర్యాదుదారులకు తక్షణ న్యాయం చేయాలని ఎస్‌పి ఎం.దీపిక పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, డిసిఆర్‌బి సిఐ జె.మురళీ, సిఐలు కెకెవి విజయనాథ్, ఇ. నర్సింహమూర్తి, డిసిఆర్‌బి ఎస్‌ఐలు వాసుదేవ్, ప్రభావతి పాల్గొన్నారు.

విశాఖ ఉక్కును కాపాడుకోవాలి

బైక్‌యాత్రలో సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-గజపతినగరం, శృంగవరపుకోట, రామభద్రపురం

రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ.. వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న కల్పతరువులాంటి విశాఖ ఉక్కు పరిశ్రమను ఐక్యంగా కాపాడుకోవాలని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. ఉక్కు రక్షణకు సిపిఎం ఆధ్వర్యాన చేపట్టిన బైక్ యాత్ర ఆరోరోజు సోమవారం బొబ్బిలి నుంచి ప్రారంభమై రామభద్రపురం, గజపతినగరం, శృంగవరపుకోట మీదుగా అరకు చేరుకుంది. ఈ సందర్భంగా యాత్ర నాయకులకు గజపతినగరంలో ఆటో కార్మికులు, పంచాయతీ కార్మికులు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. పోతనాపల్లి వద్ద సిపిఎం నాయకులు, కార్మికులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. గజపతినగరంలో సిపిఎం నాయకులు జి.శ్రీనివాస్, ఎస్.కోటలో మద్దిల రమణ అధ్యక్షతన జరిగిన సభల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి, కె.లోకనాథం, రాష్ట్ర నాయకులు జగ్గునాయుడు, జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో, 32 మంది బలిదానంతో పరిశ్రమను సాధించుకున్నామని తెలిపారు. నేడు లక్షలాదిమందికి ఉపాధి చూపిస్తున్న ఈ పరిశ్రమ నిర్మాణం కోసం ఆనాడు కేంద్ర ప్రభుత్వం రూ.4500 కోట్లు మాత్రమే కేటాయించిందని, కానీ నాటి నుంచి నేటి వరకు కేంద్ర ప్రభుత్వానికి స్టీల్ ప్లాంట్ పన్నుల రూపంలోను, ఇతర డివిడెంట్ రూపంలోనూ 45 వేల కోట్ల రూపాయలు చెల్లించిందని తెలిపారు. ఇటువంటి స్టీల్ పరిశ్రమకు సొంత గనులు కేటాయించకుండా, పరిశ్రమకు ముడి సరుకును రానీయకుండా బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటోం దన్నారు. పరిశ్రమను ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు అప్పగించాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని, ఇప్పటికే స్టీల్ ప్లాంట్ లో కొంత భూమిని అదానికి అప్పగించి ప్లాంటును నష్టాల్లోకి నెట్టారని వివరించారు. పరిశ్రమను అమ్మేయడానికి కుట్రలు పన్నుతున్న బిజెపి ప్రభుత్వానికి మన రాష్ట్రంలోని అధికారపక్షం, ప్రతిపక్షంగా ఉన్న టిడిపి, జనసేన సహకరిస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే బిజెపి ప్రభుత్వం అనేక ప్రభుత్వ రంగసంస్థలను ప్రైవేటుపరం చేసేసిందని, ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థ ఇప్పటికే కుంటుబడిందని అన్నారు. పరిశ్రమలు ప్రైవేటు పరం అయితే రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్ హక్కులు సర్వనాశనం అయిపోతాయని అన్నారు. ఈనేపథ్యంలో ఉక్కు ఫ్యాక్టరీని నిలబెట్టుకునేందుకు మూడేళ్లగా జరుగుతున్న పోరాటానికి సిపిఎం అండదండగా నిలిచిందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటుపరం కానివ్వం, ప్రభుత్వంలోనే కొనసాగిస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమాల్లో సిపిఎం నాయకులు వి.లక్ష్మి, రాకోటి రాములు, గాడిఅప్పారావు, చల్లా జగన్, బలస శ్రీను, విశాఖ జిల్లా నాయకులు బొట్టా ఈశ్వరమ్మ, పద్మావతి పాల్గొన్నారు.

గజపతినగరంలో బైక్ ర్యాలీకి స్వాగతం పలుకుతున్న పలు సంఘాల నాయకులు కార్యకర్తలు

ఎస్.కోటలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ

ఉత్సాహంగా కరాటే పోటీలు

విజయనగరం టౌన్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రాజీవ్ క్రీడా ప్రాంగణంలో జరిగిన జిల్లా అండర్ 14,17 విభాగాల్లో కరాటే పోటీలు ఉత్సాహంగా జరిగాయి. పోటీలను జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వర్ కౌశిక్, సెట్విజ్ సిఇఒ బి.రాంగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడలు పట్ల మక్కువ చూపించడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడేందుకు అవకాశాలు వస్తాయన్నారు. చదువతో పాటు క్రీడలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎల్ వి రమణ,క్రీడాకారులు పాల్గొన్నారు.

పారిశుధ్య మెరుగుకు కృషి చేయాలి

విజయనగరం టౌన్ : నగరంలో పారిశుధ్యం మెరుగుదలకు మరింత కృషి చేయాలని సచివాలయ కార్యదర్శులకు, మేస్త్రీలకు నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి ఆదేశించారు.సోమవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఇంటింటి చెత్త సేకరణ పై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న పరిస్థితుల్లో వీధులలో చెత్తాచెదారాలు పేరుకుపోకుండా, కాలువల్లో పూడికలను ఎప్పటికప్పుడు తొలగిం చాలని సిబ్బందికి ఆదేశించారు. వ్యాధులు ప్రబలకుండా, దోమల వృద్ధిని అరికట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పారిశుధ్య పర్యవేక్షకులు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ అలవెన్సులు తక్షణమే ఇవ్వాలి

విజయనగరం టౌన్ : కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు 3నెలల హెల్త్ అలవెన్సు బకాయిలు, రక్షణ పరికరాలు ఇవ్వాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎ.జగన్మోహన్ కోరారు. ఈమేరకు ఎంహెచ్ఒ కె.సాంబమూర్తికి వినతినిచ్చారు. ఇటీవల మరణించిన కార్మికులకు మట్టి ఖర్చులు, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం మంజూరు చేయాలని కోరారు. సిఐటియు నగర కార్యదర్శి బి రమణ, మున్సిపల్ యూనియన్ నాయకులు బి.భాస్కరరావు, పైడిరాజు, రమణ, వంశీ, సూరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై స్పందనలో ఏకరువు

ప్రజాశక్తి-విజయనగరంటౌన్, కోట

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన స్పందన జగనన్నకు చెబుదాంలో పలు సమస్యలపై ప్రజలు ఏకరువు పెట్టారు. జగనన్నకు చెబుదాంలో ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం కనిపించడం లేదని ఆవేదన చెందారు. ఈవారం అత్యధికంగా 244 వినతులు వచ్చాయి. అనంతరం వినతుల పరిష్కారంపై అధికారులతో కలెక్టర్ నాగలక్ష్మి సమీక్షించారు. ఆయా ప్రభుత్వ శాఖలకు వచ్చిన వినతులను నిర్ణీత కాలవ్యవధిలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వినతులు స్వీకరించినప్పటి నుంచి కింది స్థాయి సిబ్బంది ఆయా వినతులను ఏవిధంగా పరిష్కరిస్తున్నారు, ఆయా అర్జీదారుల కోరిన విధంగా అర్జీ పరిష్కారం అవుతున్నదీ లేనిదీ పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, మండల ప్రత్యేకాధికారులు తమ పరిధిలో వచ్చిన వినతుల పరిష్కారంపై నివేదికలను అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. రీ ఓపెన్ అయిన కేసులను కూడా గడువులోగా పరిషారం అయ్యేలా చూడాలన్నారు. అర్జీ దారు ఇంటికి వెళ్లి ఇకెవైసి కూడా చేయాలని తెలిపారు. వినతులను కలెక్టర్‌తో పాటు జెసి మయూర్ అశోక్, ఆర్‌డిఒ ఎం.వి.సూర్యకళ, డిప్యూటీ కలెక్టర్‌లు పద్మలత, సూర్యనారాయణ, సుదర్శన దొర తదితరులు స్వీకరించారు.

అక్రమ వాటర్‌ప్లాంట్‌ను ఎందుకు సీజ్‌చేయరు?

అయ్యప్పనగర్‌లో గెడ్డను ఆక్రమించి అక్రమంగా ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను ఎందుకు సీజ్‌చేయడం లేదని అధికారులను పట్టణ పౌర సంక్షేమ సంఘం అధ్యక్షుడు వి.రామచంద్రరావు, అయ్యప్పనగర్ అసోసియేషన్ నాయకులు యు ఎస్ రవి కుమార్, కార్యదర్శి సుధీర్ ప్రశ్నించారు. ఈమేరకు కలెక్టర్‌కు స్పందనలో వినతినిచ్చారు. గెడ్డను ఆక్రమించి,ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా వాటర్ ప్లాంట్ నడుపుతున్న స్వాతీ ప్యూర్ ఫైడ్ వాటర్ ప్లాంట్ యాజమాని పూసర్లమధును అరెస్ట్ చేసి, ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకొని, అక్రమ ప్లాంట్ సీజ్ చెయ్యాలని కోరారు.

అక్రమ వాటర్‌ప్లాంట్‌పై ఫిర్యాదు చేస్తున్న పిపిఎస్ఎస్ నాయకులు

- మహిళలు ఎదుర్కుంటున్న సమస్యలు పరిష్కరించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి పి.రమణమ్మ ఆధ్వర్యాన కలెక్టర్‌కు వినతినిచ్చారు. అత్యాచారాలు, హత్యలకు గురవుతున్న బాధిత మహిళ కుటుంబాలకు ౨ రక్షణ,భద్రత కల్పించి,వారికి పునరావాసం చర్యలు చేపట్టాలన్నారు. రేషన్ డిపోల ద్వారా కందిపప్పు సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు వి.లక్ష్మి, ఎం.సౌమ్య పాల్గొన్నారు. జామి మండలం భీమసింగి పంచాయతీ రెల్లి పేటకు చెందిన రెల్లి కులస్తులకు గతంలో ప్రభుత్వాలు స్థలాలు మంజూరు చేశాయి. ప్రస్తుత ప్రభుత్వం ఇల్లు కట్టుకోవాలని చెబితే అందరూ నిర్మించుకున్నారు. కానీ వీరికి ఎల్‌పిసి సర్టిఫికెట్ లేకపోవడంతో బిల్లులు రాక లబోదిబోమంటూ స్పందనలో వినతులిచ్చారు. పైడితల్లి అమ్మవారి పండగ నేపథ్యంలో పట్టణంలో రహదారులను బాగు చేయాలని టిడిపి నాయకులు కలెక్టర్‌కు వినతినిచ్చారు. నాలుగో తరగతి ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.గంగాప్రసాద్ వినతినిచ్చారు.

ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని డివైఎఫ్ఐ ధర్నా

విజయనగరం టౌన్ : ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను రద్దుచేయాలని కోరుతూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఈసందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిహెచ్ హరీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీపోస్టులు భర్తీ చేయకపోవడంతో లక్షలాది మంది యువత ఉద్యోగ అవకాశాలు కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ఏటా డిఎస్‌సి తీస్తామని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయలేదన్నారు. వెంటనే మెగా డిఎస్‌సికి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే ఎన్నికల్లో యువత తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ధర్నాలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె.సతీష్, డిఎస్‌సి అభ్యర్థులు పాల్గొన్నారు.

కృషి విజ్ఞాన కేంద్రానికి భూములివ్వొద్దు

తమకు జీవనాధారంగా ఉన్న భూములను కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు ఇవ్వొద్దని చిన చామలపల్లి గ్రామ గొర్రెలు, మేకలు పెంపకం దార్లు, సిపిఎం నాయకులు రాకోటి రాములు డిమాండ్ చేశారు. ఈమేరకు కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ గ్రామ సర్వే నెంబర్లు 1,2,3,100,101లలో ఉన్న డి-పట్టా, సాగులో ఉన్న కొండపోరంబోకులో సుమారు 150 కుటుంబాలు మొక్కలు వేసుకొని జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ఇటీవల ప్రభుత్వం కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు ఈ 50ఎకరాల భూమిని తీసుకుంటుందని మండల రెవెన్యూ అధికార్లు తెలిపారని అన్నారు. ఈ భూమే ఆధారంగా బతుకుతున్న తమ పొట్టకొట్టవద్దని కోరారు. ధర్నాలో జి.తిరుపతిరావు,మజ్జి శ్రీనివాస్,జి.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న చినచామలాపల్లి గ్రామస్తులు

ఆక్రమణపై చర్యలు తీసుకోండి

బొబ్బిలి: మున్సిపాలిటీలోని దావాలవీధి రామాలయం ఎదురుగా ఉన్న మున్సిపల్ స్థలం ఆక్రమణకు గురైందని, తక్షణమే అధికారులు స్పందించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.శంకరరావు, మండల కార్యదర్శి ఎస్.గోపాలం, స్థానికులు డిమాండ్ చేశారు. మున్సిపల్ స్థలం ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ఆర్‌డిఒ పి.శేషశైలజకు, మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దావాలవీధి రామాలయం ఎదురుగా ఉన్న రూ.1.50కోట్లు విలువ చేసే మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించేస్తే మున్సిపల్, రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. తక్షణమే అధికార యంత్రాంగం స్పందించి ఆక్రమణలను తొలగించాలని, లేనిచో పోరాటం చేస్తామన్నారు.

అంగన్‌వాడీలపై నిర్బంధం దుర్మార్గం

నెల్లిమర్ల: అంగన్‌వాడీలను అక్రమంగా నిర్బంధించడం దుర్మార్గమని సిఐటియు, ఎఐటియుసి నాయకులు కిల్లంపల్లి రామారావు, మొయిద పాపారావు ఖండించారు. సోమవారం వారు నెల్లిమర్లలో విలేకర్లతో మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు కోరితే ప్రభుత్వం వారిని అక్రమంగా అరెస్టులు చేసి గృహ నిర్బంధం చేయడం దుర్మార్గమన్నారు. గత కొన్నేళ్లుగా అంగన్ వాడీ వర్కర్లు, హెల్పర్ల వేతనాలు పెంచాలని, కనీస వేతనం అమలు చేసి రిటైర్మెంట్ బెన్ ఫిట్స్ కల్పించాలని కోరుతూ విజయ వాడలో మహాధర్నా చేపట్టడానికి వెళ్తున్న వారిని ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి

రేగిడి: రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తహశీల్దార్ బి. సుదర్శన రావు అన్నారు. సోమవారం రేగిడి తహశీల్దారుగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈయన దత్త రాజేరు తహశీల్దారుగా పనిచేసి డిప్యూటేషన్ పై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పని చేసిన తహశీల్దార్ టి. కళ్యాణ చక్రవర్తి జిల్లా కలెక్టరేట్ సూపరింటెండెంట్‌గా డిప్యూటేషన్ పై వెళ్ళారు.

వాలంటీర్ పోస్టులకు దరఖాస్తులు

నెల్లిమర్ల: స్థానిక నగర పంచాయతీలో ఖాళీ వాలంటీర్ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని కమిషనర్ పి. బాలాజీ ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర పంచాయతీ పరిధిలోని 14 వాలంటీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. జరజాపు పేట - 1, 2 సచివాలయం పరిధిలో 5, నెల్లిమర్ల మొయిద జంక్షన్ -1 లో 2, గాంధీ నగర్ కాలనీ, ఇందిరా కాలనీలో 2, అగురు వీధి 5 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు చెప్పారు. అర్హులైన వారు రిజర్వేషన్ కేటగిరీ బట్టి ఈ నెల 26నుంచి 29లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

పంచాయతీ కార్యదర్శులతో సమావేశం

వేపాడ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిడిఒ బివిఎస్‌ఎన్ పట్నాయక్ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది హాజరు పట్టిక, జగనన్న ఆరోగ్య సురక్ష సమాచారం గురించి వివరించారు. పంచాయతీ విస్తరణ అధికారి మాట్లాడుతూ ట్యాక్స్, నాన్ ట్యాక్స్ వివరాలు పంచాయతీ ఆడిటింగ్ వివరాలు, జగనన్న గ్రామ సభలు గురించి చెప్పారు. ఈ సమావేశంలో మండల రిసోర్స్ కోఆర్డినేటర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

స్పందనకు వినతుల వెల్లువ

తెర్లాం రూరల్: మండల పరిషత్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం ఎంపిడిఒ ఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. నెమలాం గ్రామానికి చెందిన యాదవులు కొంత కాలంగా గ్రామంలో పశువులకు ప్రభుత్వం సరఫరా చేసిన మందులు అందించక పోవడంతో పశువులు వ్యాధుల పాలై మృతి చెందుతున్నాయని మందులను అందించాలని వినతిచ్చారు. బూరిపేట గ్రామస్తులు పేరుమాలి, జరజాన సూర్యనారాయణ తన తల్లి అందరం కలిసి ఒకే రేషన్ కార్డులో ఉండేవారమని తన తల్లి చనిపోయి సంవత్సరం దాటిందని ఆ రేషన్ కార్డులో తన పేరును తొలగించకపోవడంతో గవర్నమెంట్ నుండి రావలసిన ఏ రాయితీ కూడా అందడం లేదని చెప్పారు. తాను అంగవైకల్యం కలిగిన వాడనని తనకు వికలాంగుల పెన్షన్‌ను కూడా రావడం లేదని కొత్త రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరారు. బోనంగి శారద అనే వ్యక్తి ప్రభుత్వం ఇళ్ళు కట్టించుకోడానికి స్థలం ఇచ్చిందని ఆ ఇంటి స్థలంలో పెంటకుప్పలు వేస్తున్నారని వాటిని తొలగించాలని కోరారు.

పేదల సంజీవని ఆరోగ్యశ్రీ

నెల్లిమర్ల: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆయుష్‌మాన్ భారత్ ఆర్యోగశ్రీ పథకం పేదవాడికి సంజీవిని వంటిదని ఆర్‌టిసి జోనల్ చైర్‌పర్సన్ గదల బంగారమ్మ అన్నారు. కొండవెలగాడలో ఆయుష్‌మాన్ భారత్, ఆరోగ్యశ్రీ పథకం కింద 72 మందికి మంజూరైన కార్డులను ఆమె సోమవారం పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కార్డుతో దేశంలో ఉన్న ఏ కార్పొరేట ఆసుపత్రిలో నైనా వైద్యం చేసుకోవచ్చన్నారు. ఈ కార్డు ద్వారా ప్రతి ఒక్కరికీ రూ. 5లక్షలు వరకు వైద్య ఖర్చులు ప్రభుత్వం భరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ పిహెచ్‌సిఇఒ అప్పలనాయుడు, గ్రామ ఆరోగ్య కార్యదర్శి ఏ. మాధవి, ఆషా కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

బొబ్బిలి: పట్టణ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ అన్నారు. మున్సిపాలిటీలోని 17వ వార్డులో సోమవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డులో సమస్యలను వైసిపి వార్డు ఇంచార్జి గునాన శ్రీరామ్మూర్తి వివరించారు. ఆయనతో మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కాంగ్రెస్ ప్రచారం

డెంకాడ: భోగాపురం మండలంలో రీచుపేట, తూడెం, చిన కవులవాడ, పెద కవులవాడ, జమ్మయ్యపేట గ్రామాల్లో సోమవారం కాంగ్రెస్ హాత్ సే హాత్ జోడో అభియాన్ (చేయి చేయి కలుపుదాం, రాహుల్ గాంధీ నాయకత్వం బలపరుద్దాం) అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో భోగాపురం, డెంకాడ, పూసపాటిరేగ మండల అధ్యక్షులు వాకాడ రమణపురెడ్డి, తెలుగు సూరిబాబు, డి. గురువులు, సరగడ సూరిబాబు, రిక్క ఈశ్వరరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

'సీతం'లో ఇండక్షన్ ప్రోగ్రాం

విజయనగరం : సీతంలో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం తరగతుల ప్రారంభోత్సవం, ఇండక్షన్ ప్రోగ్రాం సోమవారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా జెఎన్‌టియు జివి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. జయసుమ, సీతం కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ బొత్స ఝాన్సీలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జి. జయసుధ మాట్లాడుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకునేవారే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని అన్నారు. విద్యార్థులంతా సమయాన్ని సద్వినియోగ పరుచుకోవడం అలవర్చుకోవాలని, ప్రాంగణ నియామకాలే లక్ష్యంగా నైపుణ్యాలను పెంచుకోవాలని అన్నారు. ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థుల చదువును పర్యవేక్షిస్తూ ఉండాలని, పరిశోధనాత్మక దృష్టితో విద్యలో ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ్ రావు, ప్రిన్సిపల్ డాక్టర్ డి.వి.రామమూర్తి, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు

బోరు ప్రారంభం

తెర్లాం రూరల్: మండలంలోని ఆమిటి గ్రామ పంచాయతీ పరిధిలో ఎస్‌సి వీధిలో ఎంపిపి నర్సిపల్లి ఉమాలక్ష్మి సోమవారం చేతి బోరును ప్రారంభించారు. ఎంపిపి నిధులతో ఏర్పాటు చేసిన ఈ బోరును ఆమె ప్రారంభించి వినియోగంలోకి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పెద్దలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సన్యాసినాయుడుకు సత్కారం

విజయనగరం కోట : ఇటీవల శ్రీలంక దేశంలో జరిగిన అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో రజత పతకం సాధించిన విజయనగరం ఆర్మ్ రిజర్వు విభాగం కానిస్టేబులుగా పి.సన్యాసి నాయుడును టిడిపినాయకులు పి.అశోక్‌గజపతిరాజు సత్కరించారు. అశోక్‌బంగ్లాలో తనను కలిసిన సన్యాసినాయుడును అభినందించారు. పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్తు భారాలను రద్దు చేయాలి

- వామపక్షాల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్
- 27న కలెక్టరేట్ వద్ద ధర్నాకు పిలుపు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

రాష్ట్ర ప్రజలపై ట్రూఅప్ ఛార్జీల పేరుతో వేసిన రూ.6వేల కోట్ల విద్యుత్ ఛార్జీలు భారాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ప్రజా ఉద్యమాలపై నిర్బంధాలను విడనాడాలని వామపక్షాల ఆధ్వర్యాన జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పలు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఎల్‌బిజి భవనంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రెడ్డి శంకరరావు అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా శంకర్రావుతో పాటు సిపిఐజిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు బెహరా శంకర్రావు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు ఫలితంగా రోజు రోజుకూ విద్యుత్ ఛార్జీలు పెరుగుతూ పేద మధ్యతరగతి, పేద ప్రజానీకానికి ఆర్థిక ఇబ్బందులకు కారణ మవుతున్నాయని అన్నారు. పెరిగిన ధరలు తగ్గించాలని, విద్యుత్ ప్రైవేటీకరణ ఆపాలని, ఎస్సీ,ఎస్టీ లకు ఇస్తున్న ఉచిత విద్యుత్ కొనసాగించాలని, ప్రజా ఉద్యమాలు పై నిర్బంధాన్ని ఆపాలని కోరుతూ 27న కలెక్టరేట్ వద్ద వామపక్షాలు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో ఐద్వా జిల్లా కార్యదర్శి పి.రమణమ్మ , మహిళా సమాఖ్య అధ్యక్షులు భాయి రమణమ్మ, సిఐటియు జిల్లా కార్యదర్శి బి.రమణ, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి భూషణం, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆర్. ఆనంద్, పట్టణ పౌర సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామచంద్రరావు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం,నాయకులు పాల్గొన్నారు.

అభివాదం చేస్తున్న వామపక్ష నాయకులు

ప్రభుత్వ నిర్బంధంపై నిరసన

నెల్లిమర్ల: మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం, రిటర్మెంట్ బెనిఫిట్స్‌తో తమ డిమాండ్ల పరిష్కారం చేయాలని కోరుతూ సోమవారం నెల్లిమర్ల మొయిద జంక్షన్ వద్ద నగర పంచాయతీ కార్మికులు మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబురావు దుర్గారావు, లక్ష్మి, హరిబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర బృందం రాక

మెరకముడిదాం: ఉపాధి హామీ పథకానికి సంబంధించిన రాష్ట్ర అధికార బృందం సోమవారం మండలానికి వచ్చింది. మండలంలో ఊటపల్లి గ్రామంలో ఎవెన్యూ ప్లాంటేషన్, పులిగుమ్మిలో హార్టికల్చర్, నరసయ్యపేటలో ఎస్‌డబల్‌యుపిసిని బృందం సభ్యులు పరిశీలించినట్లు ఎపిఒ పెదప్పల నాయుడు తెలిపారు. బృందంలో ప్రోగ్రామ్ మేనేజర్ సి. నారాయణరెడ్డి, క్యూసి సిఆర్‌డి ఎం.వి రమణ పాల్గొన్నారు.

టిడిపి నాయకుల పాదయాత్ర

ప్రజాశక్తి- నెల్లిమర్ల

చంద్రబాబును విడుదల చేయాలని కోరుతూ టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు ఆధ్వర్యంలో నెల్లిమర్ల దీక్షా శిబిరం నుంచి కొత్తపేటలో ఉన్న సత్యదేవుని ఆలయం వరకూ సోమవారం 4 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడు, సీనియర్ నాయకులు సువ్వాడ రవిశేఖర్, మాజీ ఎంపిపి కంది చంద్రశేఖర్, పతివాడ అప్పలనారాయణ, టిడిపి నెల్లిమర్ల, భోగాపురం, పూసపాటిరేగ మండల అధ్యక్షులు కడగల ఆనంద్‌కుమార్, కర్రోతు సత్యనారాయణ, మహంతి శంకరరావు, నాయకులు గేదెల రాజారావు, చింతపల్లి వెంకటరమణ, గొర్లి జగన్నాథం, పతివాడ తమ్మినాయుడు, లెంక అప్పలనాయుడు, అవనాపు సత్యనారాయణ, గురాన చక్రధర్, అట్టాడ శ్రీధర్, కాళ్ల రాజశేఖర్, పోతల రాజప్పన్న, తాడ్డి సత్యనారాయణ, నల్లం శ్రీను, గురాన అసిరినాయుడు, కింతాడ కళావతి, కాళ్ల సత్యవతి, పసుపులేటి గోపి, దనాన రామ్మూర్తి, దంగా భూలోకు, రాకేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు. **రాజాం:** స్థానిక టిడిపి కార్యాలయం ముందు మున్సిపాలిటీ పరిధిలోని 4, 5, 6 వార్డులకు సంభందించిన టిడిపి నాయకులు చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ నిరసన దీక్ష చేపట్టారు. రాజాం టౌన్ పార్టీ ప్రధాన కార్యదర్శి శాసపు రమేష్ కుమార్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టౌన్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు టంకాల కన్నం నాయుడు, పొట్నూరు సోమశేఖర్, అడపా శ్రీను, పొట్నూరు గౌరీనాయుడు, వడ్డీపిల్లి రమణ, కొంపల్లి కిరణ్ కుమార్, బీసీ సెల్ పార్లమెంట్ కార్యదర్శి పిల్లా సత్యం నాయుడు, తెలుగుయువత నియోజకవర్గం అధ్యక్షుడు శాసపు రాజేష్, కెంబూరు రామకుమార్ తదితరులు పాల్గొన్నారు. **తెర్లాం రూరల్:** స్థానిక వెంకటేశ్వర ఆలయం ఆవరణలో పార్టీ అధ్యక్షులు వెంకట్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దీక్షలో బేబినాయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు, వెంకటేష్, సింహాచలం, బోనేలా రూప, శంకరరావు, శేసిబుషన్, యుగంధర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. **మెంటాడ:** మండలంలోని గుర్లతమ్మిరాజుపేటలో సోమవారం టిడిపి మండల అధ్యక్షుడు చలుమూరి వెంకటరావు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ సర్పంచ్ చొక్కాకు సన్యాసి నాయుడు, కొరిపల్లి రాజు, తాతా సాహెబ్, సిరిపురం తిరుపతి, రొంగలి సూర్యనారాయణ, గొర్లె అప్పలనాయుడు, పైల రాము తదితరులు పాల్గొన్నారు. **గరివిడి :** చీపురుపల్లి పట్టణంలో సోమవారం గరివిడి పట్టణ టిడిపి నాయకులు రెడ్డి గోవింద, తూట శ్రీనివాసరావు, వైగాల సత్యం, తదితరులు దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పైల బలరాం, సారేపాక సురేష్ బాబు, మహంతి రమణ మూర్తి, బలగం వెంకట రావు, మహంతి అప్పల నాయుడు,మండల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. **రామభద్రపురం:** చంద్రబాబుపై ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలు దుర్మార్గమని రాష్ట్ర పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి, స్థానిక మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ చింతల రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌లో జరగని అవినీతిని జరిగినట్లు నమ్మించే ప్రయత్నం చేస్తూ ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తుందని విమర్శించారు. ఈ సమావేశంలో సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షులు కరణం విజయ భాస్కరరావు, నేతలు పూడి రామినాయుడు,శ్రీను పాల్గొన్నారు. **విజయనగరం కోట:** స్థానిక అశోక్ బంగ్లా టిడిపి కార్యాలయం వద్ద విజయనగరం మండల పరిధిలోని ద్వారపూడి, దుప్పాడ నాయకులు చేపట్టిన రిలే దీక్షలకు సోమవారం టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు అశోక్ గజపతిరాజు మద్దతు తెలిపారు. సాయంత్రం వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి ఐవిపి రాజు, పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, కార్యదర్శి బంగారు బాబు, విజయనగరం మండల అధ్యక్షులు బొద్దల నర్సింగరావు, కార్యదర్శి గంటా పోలి నాయుడు, కర్రోతు నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు. మేము సైతం బాబుతో కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు సంతకాలు సేకరణ చేసిన పోస్ట్ కార్డులను కంటోన్మెంట్ తపాలా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మీసాల గీత బాక్స్‌లో వేశారు. **బొబ్బిలి:** చంద్రబాబు అరెస్టుకు నిరసనగా పట్టణంలోని టిడిపి దీక్షలు 13వ రోజు సోమవారం కొనసాగాయి. దీక్షలను టిడిపి నియోజకవర్గ ఇంచార్జి బేబినాయన ప్రారంభించారు. దీక్షల్లో ఎం.బూర్జవలస, గున్నతోటవలస, ఎం.పనుకువలస, కొత్తపెంట గ్రామాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

నెల్లిమర్ల నుంచి పాదయాత్రగా వెలుతున్న టిడిపి నాయకులు

సొసైటీ అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి- మెంటాడ

స్థానిక ప్రాథమిక వ్యవసాయ పరిపతి సంఘం అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని పిఎసిఎస్ చైర్మన్ తాడ్డి రామచంద్రరావు అన్నారు. సోమవారం స్థానిక పిఎసిఎస్ భవనంలో ఆయన అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు మార్ట్ గేజ్ (తనఖా) రుణాలు రూ.1.33కోట్లు రైతులకు అందజేశామన్నారు. రుణాల రెన్యువల్ రూపంలో రూ.60లక్షలు వసూలు చేశామని చెప్పారు. సొసైటీ పరిసరాల్లో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటుకు నాబార్డ్ నిధులు రూ. 15లక్షలు మంజూరయ్యాయన్నారు. స్థలసేకరణ, రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తయితే తప్ప స్థలాన్ని నిర్ధారించలేమని సర్పంచ్ రేగిడి రాంబాబు సభ్యులకు తెలిపారు. ఎరువులు, పురుగుల మందుల అమ్మకాలు చేపట్టాలని సభ్యులు కోరారు. ఎరువుల విషయంలో జిల్లా అధికారులు సొసైటీలకు ప్రాధాన్యత ఇవ్వడంలేదని రామచంద్రరావు చెప్పారు. ఈ సమావేశంలో సొసైటీ సిఇఒ వెంపడాపు ప్రసాదరావు, త్రీమెన్ కమిటీ సభ్యులు దంతులూరి వెంకట చిట్టి రాజు, అల్లు తిరుపతి, సిబ్బంది పతివాడ విశ్వేశ్వర రావు, పాండ్రంకి చిరంజీవి, విశ్రాంత ఉపాధ్యాయులు మండల తిరుపతిరావు, ముగడ లింగేశ్వర రావు, విశ్రాంత సిఇఒ నీలాతి అప్పలనాయుడు, రైతులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సిసి యూనిట్ ఏర్పాటుకు చర్యలు

ప్రజాశక్తి - నెల్లిమర్ల

సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో ఎన్‌సిసి యూనిట్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని ఛాన్సెలర్ ప్రొఫెసర్ జిఎస్‌ఎన్ రాజు చెప్పారు. సోమవారం కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ తపస్ మండల్, లెఫ్టినెంట్ కల్నల్ పల్లవి వర్మ విశ్వ విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ తపస్ మండల్ ఎన్‌సిసి ప్రాధాన్యత గురించి వివరించారు. లెఫ్టినెంట్ కల్నల్ పల్లవి వర్మ మాట్లాడుతూ ఎన్‌సిసిలో చేరడం వల్ల వ్యక్తి ఆలోచన ధోరణి, క్రమశిక్షణ వంటివి అలవడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్, ఐక్యూఎసి డీన్ ప్రొఫెసర్ పిఎస్‌వి రమణారావు, డీన్ ప్రొఫెసర్ ఎంఎల్‌ఎన్ ఆచార్యులు, డాక్టర్ నూకరాజు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

నవకల్పనలకు ప్రాధాన్యత నివ్వండి

సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 'హెక్తాన్' 72 గంటల పోటీలు విజయవంతంగా ముగిసాయి. ఏకాదాటిగా కొనసాగిన ఈ పోటీల ముగింపు కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డిఎన్ రావు మాట్లాడుతూ కంప్యూటర్, హార్డ్‌వేర్, సాఫ్ట్ వేర్ రంగాలలో స్టార్టప్‌లు, ఉత్పత్తుల అభివృద్ధికి అవసరమైతే రూ.కోటి వరకు విద్యార్థులకు పెట్టుబడులు సమకూరుస్తామని స్పష్టం చేశారు. ఏ మేరకు పెట్టుబడులు పెట్టాలన్నా సెంచూరియన్ సిద్ధంగా ఉందన్నారు. స్టార్టప్ చేపట్టిన వారికి ఎక్కువ ఆదాయ అవకాశాలున్నాయని వివరించారు. వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ ప్రశాంత్ కుమార్ మహంతి మాట్లాడుతూ విద్యార్థులు 72 గంటలపాటు పనిచేయడం తనకు ఆశ్చర్యం కలిగించిందన్నారు. విద్యార్థులకు అన్నివిధాల తాము సహకారం అందిస్తామని తెలిపారు. ముగింపు వేడుకలకు విచ్చేసిన సీతం ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావుతోపాటు రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, డీన్ డాక్టర్ సన్నీ డియోల్, అద్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్రీడా పోటీలు

ప్రజాశక్తి - పూసపాటిరేగ

కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన మండలస్థాయి ఆటల పోటీలు సోమవారం ముగిసాయి. రెండు రోజుల పాటు జరగాల్సిన ఈపోటీలు ఈ నెల 12న మొదలయ్యాయి. అయితే మరుసటి రోజ జరగాల్సిన పోటీలు వర్షాలు కారణంగా వాయిదా పడుతూ సోమవారం నిర్వహించారు. స్థానిక ఎస్‌విఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి ఎంఇఒ పాపినాయుడు మాట్లాడారు. క్రీడలు విద్యలో ఒక భాగమేనని చెప్పారు. శారీరక, మానసిక ఆరోగ్యాలు బాగుపడాలంటే తప్పనిసరిగా క్రీడలు ఆడాలని ఆయన విద్యార్థులకు సూచించారు. రెండవ రోజున కబడ్డీ, అథ్లెటిక్స్, త్రోబాల్, యోగా అంశాలలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీలకు స్పోర్ట్స్ కోఆర్డినేటర్‌గా పి.లీలాకృష్ణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరాహార దీక్ష

ప్రజాశక్తి - వేపాడ

వేపాడ: నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

విజయవాడలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపడుతున్న నిరాహార దీక్షకు మద్దతుగా స్థానిక ఎంఇఒ కార్యాలయం వద్ద ఉద్యోగులు సోమవారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను రెగ్యులర్ చేయాలని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను కాంట్రాక్ట్ పద్ధతిలోకి మార్చాలని కోరారు. పిఆర్‌సి ప్రకారం ఎంటిఎస్, డిఎ, హెచ్‌ఆర్‌ఎ అమలు వచ్చేసి వేతనాలు పెంచాలన్నారు. ఏపీ సమగ్ర శిక్ష ఫెడరేషన్ యూనియన్ ఆదేశాల మేరకు నిరసన చేపడుతున్నామన్నారు. **పూసపాటిరేగ :** ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల విద్యాశాఖ కార్యాలయ ఉద్యోగులు సోమవారం విధులకు హాజరు కాకుండా కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను రెగ్యులరైజ్ చేస్తామని ముఖ్యమంత్రి తన పాదయాత్ర సమయంలో హామీ ఇచ్చారని తెలిపారు. తమకు కనీస వేతన స్కేలు కూడా ఇవ్వడానికి ప్రభుత్వం కుంటిసాకులు చూపిస్తోందని ఆవేదన వ్యక్తం చేసారు. వేతనాలు సకాలంలో అందేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

పాఠశాలల్లో క్విజ్ పోటీలు

ప్రజాశక్తి - నెల్లిమర్ల

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి రెడ్ రిబ్బన్ క్విజ్ పోటీలను ఎంఇఒ ఈపు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో 8, 9 తరగతులు చదివే విద్యార్థులు పాల్గొనే అవకాశం కల్పించారు. పాఠశాలకు ముగ్గురు చొప్పున 9 పాఠశాలల నుంచి 27 మంది విద్యార్థులు, ప్రతి పాఠశాల నుంచి ఒక గైడ్ టీచరు ఈ పోటీలకు హాజరయ్యారు. అలుగోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. వీరిని ఎంఇఒ అభినందించారు. తదుపరి 27వ తేదీన జిల్లా స్థాయిలో ఫోర్ట్ సిటీ స్కూల్ విజయనగరంలో నిర్వహించబోయే క్విజ్ కాంపిటీషన్‌కు అలుగోలు విద్యార్థులు హాజరుకావాలని ఆయన సూచించారు. అనంతరంఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిఎల్ ల్యాబ్‌ని ఆయన పరిశీలించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి. హెచ్. ఆనందమూర్తి, గైడ్ టీచర్లు పాల్గొన్నారు. **తెర్లాం రూరల్ :** స్థానిక జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో సోమవారం రెడ్ రిబ్బన్ క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలో గల ఏడు ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. 16 మార్కులు పొందిన తెర్లాం విద్యార్థుల బృందం ప్రథమ స్థానంలో నిలిచారు. వీరు ఈ నెల 27న విజయనగరంలో జరగనున్న జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జి.హేమంత్‌కుమార్, ఎం ప్రణతి, ఎస్. ప్రవళిక తొమ్మిదవ తరగతి విద్యార్థులను ఎంఇఒ త్రినాధరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఇంజినీరింగ్ కెరీర్ అవకాశాలపై అవగాహన

ప్రజాశక్తి- డెంకాడ

మాట్లాడుతున్న జనరల్ వినోద్‌కుమార్

స్థానిక ఎంవిజిఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం 'ఇండియన్ కోస్ట్‌గార్డ్‌లో ఇంజనీరింగ్ కెరీర్ అవకాశాలు' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సెషన్‌కు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ వినోద్ కుమార్ పర్మార్, విశాఖ కోస్ట్ గార్డ్ రిఫిట్ అండ్ ప్రొడక్షన్ సూపరింటెండెంట్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎం.కె పధి, తత్రక్షక్ మెడల్, విశాఖ తూర్పు సముద్ర తీరం చీఫ్ స్టాఫ్ ఆఫీసర్ (టెక్నికల్) హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎం.కె పధి, ఇండియన్ కోస్ట్ గార్డ్ చరిత్ర, దాని విధులు, ఫంక్షన్స్, రిక్రూట్‌మెంట్ ప్రక్రియ, ప్రయోజనాలపై విద్యార్థులకు వివరించారు. వినోద్ కుమార్ పర్మార్ ఇండియన్ కోస్ట్ గార్డ్‌లో సాంకేతిక అధికారుల పాత్రలు, బాధ్యతలను చర్చించారు. ఈ సదస్సులో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఆర్.రమేష్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వైఎంసి శేఖర్ పాల్గొన్నారు.

కార్మికులను రోడ్డుపైకి నెట్టొద్దు

ప్రజాశక్తి- గరివిడి

డిఎఫ్‌ఎన్‌లోని ఆక్సైడ్ ప్లాంట్ మూసివేతకు యాజమాన్యం ప్రభుత్వ అనుమతి కోసం లెటర్ ఇవ్వడం దుర్మార్గమని సిఐటియు నాయకులు అన్నారు. కార్మికులను రోడ్డుపైకి నెట్టొద్దని సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు గరివిడి డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు అంబళ్ల గౌరినాయుడు, జె. విశ్వనాథరాజు మాట్లాడుతూ ఈ ప్లాంట్‌లో పనిచేస్తున్న 110 మంది కార్మికులను తీసివేయాలని యాజమాన్యం ప్రయత్నిస్తుందన్నారు. ప్రభుత్వానికి యాజమాన్యం పెట్టిన మూసివేత దరఖాస్తులను ప్రభుత్వం తిరస్కరించాలని, కార్మికుల కుటుంబాలను రోడ్డున పడకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా అనంతరం గరివిడి బ్రిడ్జి నుంచి తహశీల్దార్ ఆఫీస్ వరకు కార్మికులతో నిరసన ప్రదర్శన చేసి వినతి పత్రాన్ని అందించారు. కార్మికులు పాల్గొన్నారు.

నిరసన ర్యాలీ చేస్తున్న సిఐటియు నాయకులు, కార్మికులు

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం

బొండపల్లి : ప్రభత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళతామని జెడ్‌పిటిసి రాపాక సూర్య ప్రకాశరావు అన్నారు. ఆయన జెడ్‌పిసిగా ప్రమాణ స్వీకారం చేసి రెండేళ్ళ పూర్తయిన సందర్భంగా సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చల్ల చలం నాయుడు, ఎంపిడిఒ వైవి. రాజేంద్రప్రసాద్‌లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి రాపాక మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయపు పర్యవేక్షకులు దత్తి వెంకటరావు, ఎపిఎం సులోచనాదేవి, సీనియర్ సహాయకులు సుంకరి శ్రీనివాస రావు పాల్గొన్నారు. **భోగాపురం:** భోగాపురం ఎంపిపిగా బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తికావస్తున్న సందర్భంగా ఎంపిపి ఉప్పాడ అనూష రెడ్డిని మండల అధికారులు, ఉద్యోగులు సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ ర్యక్రమంలో సలహాదారు ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, తహశీల్దార్ బంగార్రాజు, ఎంపిడిఒ అప్పలనాయుడు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని మహిళ మృతి

వేపాడ: మండలంలోని బాణాదికి చెందిన వై. ముత్యాలమ్మ (53)ను సోమవారం ట్రాక్టర్ ఢీ కొట్టడంతో మృతి చెందింది. ముత్యాలమ్మ కల్లం వద్ద నుంచి ఇంటికి నడిచి వెళుతుండగా గ్రామంలోని శివాలయం సమీపంలోని ఆతవ గ్రామానికి చెందిన నక్కల ఈశ్వరరావు ట్రాక్టర్ నడుపుతూ వెనుక భాగం నుండి ఆమెను ఢీ కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముత్యాలమ్మను పోస్టుమార్టం నిమిత్తం ఎస్‌కోట తరలించినట్లు వల్లంపూడి ఎస్ఐ రాజేష్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM.
S.O.P.13/2023

Between
1. Sri Duvvuri Venkata Subramanyam
2. Sri Duvvuri Setumadhava Bhaskara Sarma .... Petitioners

And
Nil ..... Respondent

Please Take notice the above named petitioners filed Succession petition In the above court and numbered as above and it is to public at large who got any grievances in the above petition are please attend the above name Honourable Court at **10.30 A.M** through personally or an advocate due authorized on **dt.16- 10-2023.**

J.S.Siva Ram
Advocates for petitioners
Vizianagaram.

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE COURT AT VIZIANAGARAM
I.P. 18/2023

Between :
Porupureddy Ramana ....Petitioner
S/o. Krishnam Naidu, Hindu, aged about 49 years, resident of Cheemalavalasa Village, Bondapalli Mandal, Vizianagaram District.

And

1) Bajaj Finance and Loans being represented by its Branch Manager, Plot No. 164/A, Opp. Mee Seva Centre, above United Bank of India, Baba Metta, Vuda Layout, Ring Road, Vizianagaram-535002.
2) Cholamandalam Investment and Finance Company Limited, being represented by its Branch Manager, D.No. 20-21-2, Plot No. II, Vinayakanagar, Opposite Bhasyam Public School, Beside Punjab National Bank, Vizianagaram-535002
3) HDB Financial Services Ltd., being represented by its Branch Manager, Ground Floor D.No.4-2-22, Santhapeta South Ward, Ward No.4, Kotha Agraharam Main Ln, Area, Vizianagaram-535001.
4) Kinara Capital Financial Institution being represented by its Branch Manager, Plot No.1, Survey No. 5/18B Upper 1st Floor, Town Centre, 100 Ft. Ring Road, near Sun School, Dharmapuri, Vizianagaram-535002.
5) Fullerton India Credit Co. Ltd., being represented by its Branch Manager, Building No.7, Ground Floor, Vijay Mansion, Lower Tankbund Road, Siddarth Nagar, Vizianagaram-535002.
6) Top Neogrwoth-Business Loans being represented by its Branch Manager, Dondaparthy, Visakhapatnam.
7) Tata Capital Financial Institution being represented by its Branch Manager, NO. 49/24/10, 1st Floor Bajaj Tower, Sankara Matam Road, Santhipuram, Madhuranagar, Akkayyapalem, Visakhapatnam-530016.
8) RBL Bank Ltd., being represented by its Branch Manager, 47-1, Bhuvaneshwari Plaza, 1/4 Main Road, Diamond Park, Dwarakanagar, Visakhapatnam-530016.
9) Karri Gopal Reddy S/o. Not known, Hindu aged about 45 years, Ring Road, Srinivasa Nagar, Yuvatha Battala Shop, Near Venkateswara Swamy Temple, Vizianagaram, Mobile No. 9010407698
10) Lenka Ratnakar Naidu S/o. Sanyasi Appalanaidu, aged about 49 years, Hindu, working as Private Teacher, resident of Poram Village, Mentada Mandal, Vizianagaram District, Mobile No. 9676138950.
11) Panchadi Purushotham S/o. Sanyasappadu, Hindu aged about 42 years, Pavani Nagar, near Youth Hostel, K.L.Puram Road, Vizianagaram. Mobile No. 8008244429
12) Addala Varma Raju S/o. Not known, Hindu, aged about 42 years, S.V.N.Nagar, Ring Road, Vizianagaram. Mobile No. 8790824256
13) Koppali Satish S/o. Not known, Hindu, aged about 44 years, YSR Colony, Thotapalem, Pradeepnagar Road, Vizianagaram. Mobile No. 7989541153.
14) Mokara Suresh S/o. Pydinaidu, Hindu, aged about 35 years, resident of Padmavati Balaji Street, Vizianagaram, Mobile NO. 9490276306
15) Lenka Satish S/o. Appalanaidu, Hindu, aged about 32 years, resident of Gunkalam Village, Vizianagaram Mandal and District, Mobile No. 9502042143

ఇందుమూలముగా పైన తెలిపిన ప్రతివాదులందరికి తెలియజేయునది ఏమనగా విజయనగరం జిల్లా, బొండపల్లి మండలము, చామలవలస గ్రామ కాపురస్తులు పోరుపురెడ్డి క్రిష్ణంనాయుడు గారి కుమారుడు పోరుపురెడ్డి రమణ గారు తనకున్న అప్పులు చెల్లించ శక్తిలేని వాడనని తీర్పుచేయమని మరియు పైన తెలిపిన ప్రతివాదుల నుండి రక్షణ కల్పించమని శ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, విజయనగరంలో I.P.No. 18/2023 పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు వున్న యెడల స్వయముగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని తే 02-11-2023 దిన ఉదయం గం॥ 10-30 ని॥ పైన తెలిపిన కోర్టులో హాజరు కావలెనని, లేని పక్షంలో శ్రీకోర్టు వారు పరోక్షంగా తీర్మానించుడమగునని ఈ పత్రిక ప్రకటన ద్వారా నోటీసుగా తెలియజేయున్నాము.

K.SEETHAM NAIDU
Advocate
Neelivada (Vill), Bondapalli (M),
Vizianagaram. Mobile : 9490824959